సంక్షేమానికి కేరాఫ్ ఆంధ్రప్రదేశ్

మదనపల్లె : ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న సంక్షేమ పథకాలతో మన రాష్ట్రం సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిందని పట్టణ వైఎస్సార్ సీపీ కన్వీనర్లు మున్సిపల్ వైస్‌చైర్మన్ జింకా చలపతి, జెడ్పీటీసీ ఉదయ్‌కుమార్‌లు అన్నారు. శుక్రవారం పట్టణంలోని 14వవార్డు ఎన్వీఆర్ స్ట్రీట్, రాంనగర్ సచివాలయాల పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జింకాచలపతి, ఉదయ్‌కుమార్‌లు మాట్లాడుతూ..రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమ పాలన ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. వచ్చే జనవరి నుంచి సామాజిక పింఛన్ రూ.2,750 నుంచి 3వేలకు చేరుతుందన్నారు. రాష్ట్రంలోని ప్రజలంతా ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే మరోసారి జగన్‌మోహన్‌రెడ్డి సీఎం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయా వార్డు సచివాలయాల పరిధిలో వివిధ ప్రభుత్వ పథకాల రూపంలో ప్రజలకు అందించిన లబ్ధి వివరాలను తెలిపే సంక్షేమ పథకాల డిజిటల్ బోర్డులను ఆవిష్కరించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. రాష్ట్రం మరింత మెరుగ్గా అభివృద్ధి చెందాలన్నా, పేదవాడు సగర్వంగా తలెత్తుకు తిరగాలన్నా మరోసారి మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో అన్నమయ్యజిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా, కౌన్సిలర్లు షబానా, మేడికుర్తిలత, జేసీఎస్ కన్వీనర్లు బావాజీ, మునిశేఖర్ పాల్గొన్నారు.

పీలేరులో..

పీలేరు : నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు జి.వి.రాకేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పీలేరు పట్టణంలోని గాంధీరోడ్డు, శివాలయంవీధి, చర్చివీధి తదితర ప్రాంతాల్లో ఆత్మీయ పలకరింపు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వానికి, జగనన్న ప్రభుత్వానికి మధ్య వ్యత్యాసం గమనించాలని కోరారు. అభివృద్ధిని చూసి మరోసారి ఆదరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జెడ్పీ కోఆప్టెడ్ సభ్యుడు షఫీ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పీలేరు రూరల్..

పీలేరురూరల్ : ప్రభుత్వానికి సంక్షేమ, అభివృద్ధి పథకాలు రెండు కళ్లలాంటివని ఈవోపీఆర్డీ జయమ్మ అన్నారు. శుక్రవారం మండలంలోని శివరామపురం గ్రామ సచివాలయం వద్ద సంక్షేమ పథకాల బోర్డును వారు ఆవిష్కరించి మాట్లాడారు. అర్హతగల ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఇంకా అర్హత ఉండి పథకాలు అందకుండా వుంటే గ్రామ వలంటీర్ల దృష్టికి తీసుకొస్తే పథకాలు అందిస్తామన్నారు.

కలికిరిలో..

కలికిరి : ప్రజా సంక్షేమమే పరమావధిగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమేష్‌కుమార్‌రెడ్డి, ఎంపీపీ నూర్జహాన్, జెడ్పీటీసీ సభ్యురాలు పద్మజ అన్నారు. మండలంలోని కలికిరి-4 గ్రామ సచివాలయ పరిధిలో శుక్రవారం వై ఏపీ నీడ్ జగన్ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రజా సంక్షేమం కోసం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. అనంతరం సంక్షేమ పథకాల డాష్ బోర్డు, వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఎస్సీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్టీడి హరి, మైనారిటీ నాయకులు ఎంఐ హనీఫ్, జేసీఎస్ మండల కన్వీనర్ రెడ్డెప్ప, వార్డు సభ్యులు రాజేశ్వరి, శ్రీనివాసులురెడ్డి, ఖాదర్‌బాషా, విశ్వనాధ, బాబు మేస్త్రీ తదితరులు పాల్గొన్నారు.

కేవీపల్లెలో..

కేవీపల్లె : సంక్షేమ పథకాల సృష్టికర్త రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అని ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ కారపాకుల భాస్కర్‌నాయుడు అన్నారు. శుక్రవారం మండలంలోని తిమ్మాపురం గ్రామ సచివాలయం వద్ద వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించి పార్టీ జెండా ఆవిష్కరిచారు. అలాగే గ్రామ సచివాలయం పరిధిలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షమ పథకాల బోర్డు ఏర్పాటు చేశారు. ప్రజలు నిండు మనస్సుతో మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ యువజన విభాగం మండల కన్వీనర్ గజ్జెల శీన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ హరిబాబు, మహల్‌రాజుపల్లె సర్పంచ్ నీలవతమ్మ, నాయకులు రామ్మోహన్, ముద్దుకృష్ణ పాల్గొన్నారు.

గుర్రంకొండలో...

గుర్రంకొండ : మండలంలోని సంగసముద్రం సచివాలయంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కు జగనన్నే ఎందుకు కావాలి కార్యక్రమంలో జెడ్పీటీసీ సర్దీన్‌ముక్తియార్ పాల్గొని మాట్లాడారు. నిరుపేదల సంక్షేమం కోసం జగనన్న నింతరం శ్రమిస్తున్నారని రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే జగనన్నను మరోసారి ఆశీర్వదించాలన్నారు. అనంతరం ఇప్పటి వరకు వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా ఎంత మేరకు నిధులు ఇచ్చారో డిజిటల్ బ్యానర్ ద్వారా ప్రదర్శించి వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు. మండల సచివాలయాల కన్వీనర్ నాగేంద్ర, ఈవోపీఆర్డీ బ్రహ్మానందరెడ్డి, సర్పంచ్ మంగళాంబ, ఉపసర్పంచ్ రెడ్డెప్పరెడ్డి, మార్కెట్‌కమిటీ డైరెక్టర్లు అల్మాస్, మగ్బూల్, రెడిశేఖర్, పంచాయతీ కార్యదర్శి చంద్రకళ, సచివాలయ ఉద్యోగులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సీ గొల్లపల్లెలో వై నీడ్స్ జగన్

పెద్దమండ్యం : మండలంలోని సి.గొల్లపల్లెలో వై నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని శుక్రవారం ప్రజాప్రతినిధులు, అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయం వద్ద వైఎస్సార్‌సీపీ జెండాను, అలాగే సచివాలయం పరిధిలోని కుటుంబాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా లబ్ధి పొందిన వివరాల ఫ్లెక్సీని ఎండీసీ అధ్యక్షుడు గుర్రం రమేష్ ఆవిష్కరించారు. వైస్ ఎంపీపీ జి.శారదమ్మ, ఎంపీడీఓ శ్రీధర్‌రావు, ఏపీఓ మురళి, మండల పార్టీ కన్వీనర్ చాంద్‌బాషా, జేఎస్‌వీ కన్వీనర్ రెడ్డెప్పరెడ్డి, నాయకులు గుర్రం రామచంద్ర, గుర్రం నరసింహ, రామిరెడ్డి పాల్గొన్నారు.

వాల్మీకిపురంలో..

వాల్మీకిపురం : పేదల సంక్షేమం, అభివృద్ధి సీఎం జగనన్న ద్వారానే సాధ్యమని వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు నీళ్ల భాస్కర్ అన్నారు. శుక్రవారం మండలంలోని మూరేవాండ్లపల్లిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నేడు ప్రజలంతా జగన్ వైపు ఉన్నారన్న అక్కసుతో ప్రతిపక్ష పార్టీలు కుట్రలు చేస్తున్నాయన్నారు. రాబోయే ఎన్నికల్లో నూటికి నూరుశాతం ప్రజలు వైఎస్సార్‌సీపీకి ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. అనంతరం మూరేవాండ్లపల్లిలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో షబ్బీర్ అహ్మద్, నాయకులు నాగేశ్వరనాయుడు, రెడ్డి అర్జున్‌రెడ్డి, ద్వారకనాథరెడ్డి, చంద్రశేఖర్, కేశవరెడ్డి, వాసు, రాయుడు, ఆనంద పాల్గొన్నారు.

మేలు జరగాలంటే జగనన్న మళ్లీ సీఎం కావాలి

తంబళ్లపల్లె : ప్రతి కుటుంబానికి మేలు జరగాలంటే మళ్లీ సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రావాలని మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి తెలిపారు. శుక్రవారం ఎద్దులవారిపల్లెలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. వైఎస్సార్‌సీపీ పార్టీ జెండాను, సంక్షేమం, అభివృద్ధి సమాచార డిజిటల్ బోర్డు, బుక్‌లెట్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కార్యాలయ ఏఓ ఆనంద్‌కుమార్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చౌడేశ్వర్, వాటర్‌షెడ్ చైర్మన్ నరసింహారెడ్డి, నాయకులు మధూకర్‌రెడ్డి, గంట్ల సురేంద్ర, ఎల్ఐసీ రమణారెడ్డి, కరీముల్లా, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును ప్రజలు నమ్మే పరిస్థితి లేదు

రామసముద్రం : తెలుగు దేశం అధినేత నారా చంద్రబాబును ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఎంపీపీ కుసుమకుమారి, వైస్ ఎంపీపీ రమణారెడ్డి, జెడ్పీటీసీ రామచంద్రారెడ్డి, కన్వీనర్ నందకిషోర్ రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ కేశవరెడ్డి అన్నారు. శుక్రవారం కమ్మవారిపల్లెలో వైస్ ఎంపీపీ గంగాధర్ నాయుడు, సర్పంచ్‌లు చరణ్, నవనీత ల అధ్యక్షతన ఏపీకి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి జగనన్న చెప్పిన మాట ప్రకారం నవరత్నాలు అందరికి అందజేయడం జరిగిందన్నారు. ప్రతి గ్రామానికి రోడ్లు, విద్యకు , వైద్యానికి జగనన్న ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పించిందన్నారు. అనంతరం సంక్షేమ పథకాల బోర్డును ప్రారంభించి , జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు నాగరాజస్వామి, శ్రీనివాసులు, డీటీ శ్రీనివాసరావు, ఈవోపీఆర్‌డి సుధాకర్‌రెడ్డి, వెంకటరమణ, విజయ్, వీఆర్‌వో శేఖర్ పాల్గొన్నారు.

ఏపీలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు

పెద్దతిప్పసముద్రం : ఏపీలో అభివృద్ధి, సంక్షేమాన్ని సీఎం జగనన్న పరుగులు పెట్టిస్తున్నారని జేసీఎస్ కన్వీనర్ డ్రిప్ రమణ, ఎంపీపీ మహమూద్, వైస్ ఎంపీపీ శోభా, శంకర్, జెడ్పీటీసీ శివన్న తెలిపారు. శుక్రవారం మండలంలోని పట్టెంవాండ్లపల్లి సచివాలయంలో సర్పంచ్ పూజారి లక్ష్మిదేవి, ఎంపీడీఓ గిరిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ పాలనలో గడప వద్దకే అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను క్షుణ్ణంగా వివరించాలని స్థానిక నాయకులు పాల శీనా, లక్ష్మీపతిలు కోరారు.

ప్రజలంతా జగనన్నకు అండగా నిలవాలి

నిమ్మనపల్లె : అభివృద్ధి, సంక్షేమం రెండుకళ్లుగా పాలన సాగిస్తున్నసీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలంతా రానున్న శాసనసభ ఎన్నికల్లో అండగా నిలవాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కే.సదాశివరెడ్డి అన్నారు. శుక్రవారం నిమ్మనపల్లెలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. డిజిటల్ సంక్షేమ పథకాల బోర్డు, వైఎస్సార్ సీపీ జెండాను ఎంపీపీ నరసింహులు, సింగిల్‌విండో అధ్యక్షులు రెడ్డిశేఖర్‌రెడ్డి, రమణారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రామ్మోహన్‌రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జయప్రకాష్‌రెడ్డి, సర్పంచ్‌లు సుబ్రహ్మణ్యం , చంద్రాయుడు, మహదేవరెడ్డి, నాయకులు విజయకుమార్‌రెడ్డి, రెడ్డిభాస్కర్, శ్రీనివాసులు, నరేంద్రరెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు


మదనపల్లె : సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు


పీలేరు : శివరామపురంలో సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరిస్తున్న అధికారులు


కలికిరి-4 సచివాలయంలో ..


పెద్దమండ్యం: సంక్షేమ వివరాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం


కేవీపల్లె : ప్రభుత్వ పథకాల బోర్డు ఆవిష్కరించిన నాయకులు


వాల్మీకిపురం : మాట్లాడుతున్న మండల పార్టీ అధ్యక్షులు నీళ్లభాస్కర్


గుర్రంకొండ : వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేస్తున్న జెడ్పీటీసీ తదితరులు

క్లుప్తంగా

రెడ్డి కమ్యూనిటీ మండల కన్వీనర్ ఎన్నిక

పెద్దమండ్యం : రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ మండల కన్వీనర్‌గా మండలంలోని సి.గొల్లపల్లెకు చెందిన బండెపురెడ్డి చంద్రశేఖర రెడ్డి ఎన్నికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బి.వెంకటేశ్వరరెడ్డి శుక్రవారం నియామక పత్రం అందజేశారు. రెడ్డి సామాజిక వర్గం సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

పీలేరు : బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ స్వరూప అన్నారు. శుక్రవారం స్థానిక జెడ్పీ మెయిన్ ఉన్నత పాఠశాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నివారణపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాల వల్ల శారీరక, మానసిక, ఆరోగ్య, ఆర్థిక సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. ఎక్కడైనా బాల్య వివాహాలు చేసేందుకు ప్రయత్నిస్తే సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సుంద్రరెడ్డి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా మంగళ కైసిక ద్వాదశి వ్రత పూజలు

కేవీపల్లె : టీటీడీ ఆధ్వర్యంలో మనగుడి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని మహల్‌రాజుపల్లె పంచాయతీ రామిరెడ్డిగారిపల్లెలో శ్రీ అభయ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళ కైసిక ద్వాదశి వ్రత పూజలు ఘనంగా నిర్వహించారు. టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వరస్వామి చిత్రపటానికి విశేష పూజలు నిర్వహించారు. వ్రతంలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

వ్యాసరచన పోటీల్లో ప్రతిభ

బి.కొత్తకోట : సత్యసాయి జయంతి వేడుక సందర్భంగా ఆచార్య దేవోభవ - మాతృ వందనం అంశంపై శుక్రవారం నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో స్థానిక రాఘవన్ పాఠశాల విద్యార్థులు ప్రతిభను చాటారు. సమితిస్థాయిలో నిర్వహించిన పోటీల్లో గంగోత్రి మొదటి బహుమతి, వి.రెడ్డివరుణ్ మూడో బహుమతి సాధించారు. విద్యార్థులకు సత్యసాయి సమితి అధ్యక్షుడు షాజహాన్ బాషా బహుమతులను అందించారు.

రోగులకు మెరుగైన వైద్యం

బి.కొత్తకోట : ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా ఆస్పత్రుల సేవల సమన్వయ అధికారి డేవిడ్ సుకుమార్ అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. మెడికల్ ఆఫీసర్ కిరణ్‌కుమార్, వైద్యులు ఆరీఫుల్లాలు ఆయనకు ఆస్పత్రి వివరాలను తెలియజేశారు. ఆస్పత్రిలోని గదులు, ఔషధ కేంద్రాన్ని, రికార్డులను ఆయన పరిశీలించారు. రోగులు, బాలింతలను కలిసి వారితో మాట్లాడి సరైన వైద్యం అందిందా, సేవల్లో లోపం ఉందా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యులతో మాట్లాడుతూ ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న సేవలు సంతృప్తికరంగా ఉన్నాయని చెప్పారు.

బేస్‌లైన్ టెస్ట్ ఆధారంగా బోధనాభ్యసన సాగాలి

వాల్మీకిపురం : బేస్‌లై టెస్ట్ ఆధారంగా బోధనాభ్యసన సాగాలని మండలంలోని చింతపర్తి జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం రెడ్డెప్పరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక పీవీసీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2వ రోజు లర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రామ్‌లో భాగంగా సైన్స్ ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సైన్స్ బోధనలో ఆధునిక మెలకువలు, 21వ శతబ్ద నైపుణ్యాల అభివృద్ధి, బోధనభ్యసనలో ఉన్న లోటుపాట్లను పూరించడానికి ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఎంఈవో వెంకటలక్ష్మి, హెచ్‌ఎం సావిత్రి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యునాని వైద్యంతో ప్రజలకు అనుబంధం

గుర్రంకొండ : యునాని వైద్యంతో ప్రజలకు ఎంతో అనుబంధం ఉందని జెడ్పీటీసీ సర్దీన్ ముక్తియార్, మండల ప్రత్యేక ఆహ్వానితులు కందుల గుణశేఖర్‌లు అన్నారు. శుక్రవారం స్థానిక మహబూబ్ నగర్‌లో యునాని వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 1960 నుంచి 1985 వరకు గుర్రంకొండలో ప్రభుత్వ యునాని ఆస్పత్రి ఉండేదన్నారు. ఈ శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్యాధికారి సయ్యద్ బుఖారీ, మండల ప్రత్యేక ఆహ్వానితులు కందుల గుణశేఖర్, ఉపసర్పంచ్ కొండేటి సుమలత, కాంపౌండర్ శివయ్య, మసీదు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కరువు మండలంగా ప్రకటించాలని నిరసన

ములకలచెరువు : మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని సీపీఐ నాయకులు శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఆరు మండలాలు ఉండగా ఒక్క ములకలచెరువు మండలాన్ని మినహాయించి మిగిలిన మండలాలను కరువుగా ప్రకటించడం సబబు కాదన్నారు. అధికారులు స్పందించి ములకలచెరువును కరవు మండలంగా ప్రకటించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ సీపీఐ నాయకులు అంజనప్ప, ఆనంద్, శ్రీరాములు తహసీల్దార్ శ్రీనివాసులుకు వినతి పత్రం అందజేశారు.

పేదరిక నిర్మూలనే జగన్ ధ్యేయం

- సీటీఎం క్రాస్ పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం
- జగనన్న అంటే భరోసా
- ఎమ్మెల్యే నవాజ్‌బాషా


సీటీఎం-2 పంచాయతీలో ప్రభుత్వ పథకాలపై ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే నవాజ్‌బాషా

మదనపల్లె : ప్రజాభ్యుదయమే ధ్యేయంగా రాష్ట్రాభివృద్ధికి విశేష కృషి చేస్తూ, అర్హులందరికి సంక్షేమ పథకాలు అందిస్తూ, పేదరిక నిర్మూలన కోసం విశేష కృషి చేస్తున్న సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన దక్షత దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. శుక్రవారం మండలంలోని సీటీఎం-2 పంచాయతీ సోమలగడ్డలో సర్పంచ్ బండపల్లి ఈశ్వరమ్మ ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యేకు సీటీఎం-2 పంచాయతీ అభివృద్ధి కమిటీ చైర్మన్ బండపల్లివెంకటరమణ, అక్కులప్ప, జేసీఎస్ కన్వీనర్ పోతబోలు నాగరాజ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నవాజ్‌బాషా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ, ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ, భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలను వివరించారు. దళారీ వ్యవస్థ లేకుండా సచివాలయ, వలంటీర్ వ్యవస్థ ద్వారా లబ్దిదారుని ఇంటికే నేరుగా సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ దండుకరుణాకర్‌రెడ్డి, మార్కెట్‌కమిటీ వైస్‌చైర్మన్ జి.వెంకటరమణ, ఎంపీటీసీలు ఎ.భారతి, అనసూయ, మురళీ, ఆదినారాయణ, ఈశ్వర్, జాకీర్, మహబూబ్‌బాషా, ఖాదర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాల ప్రయోజనానికే

వికసిత్ భారత్ యాత్ర

జిల్లా పంచాయతీ అధికారి ధనలక్ష్మి


కిసాన్ డ్రోన్ ప్రయోజనాల గురించి వివరిస్తున్న దీక్షాకుమారి

కురబలకోట : ప్రభుత్వ పథకాలను మారుమూల ప్రాంతాల వారికి కూడా అందించడంతో పాటు తగిన ప్రచారం నిర్వహించాలన్న సంకల్పంతోనే వికసిత్ భారత్ సంకల్ప యాత్రను కేంద్రం ప్రారంభించిందని జిల్లా పంచాయతీ అధికారి ధనలక్ష్మి అన్నారు. శుక్రవారం మండలంలోని ఎర్రబల్లె, తెట్టు గ్రామాల్లో ఈ యాత్ర కొనసాగించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఈ యాత్ర ముఖ్య ఉద్దేశాలను ఆమె వివరిస్తూ ప్రజలకు అవసరమైన ఆర్థిక సేవలు, విద్యుత్ కనెక్షన్లు, ముఖ్యంగా ఉజ్వల్ యోజన వంట సిలిండర్ల సదుపాయం, ఆహార భద్రత, పారిశుధ్య సౌకర్యాలు, ఆయుష్మాన్ భారత్, జనధన్ యోజన, పీఎం కిసాన్, జీవన జ్యోతి భీమా యోజన, జల్ జీవన్,పోషక ఆహారం, పక్కా ఇండ్లు, ఆరోగ్య సంరక్షణ తదితర వంటి సేవలను ప్రజలకు ముంగిటకు తీసుకెళ్లడంతో పాటు వారికి తెలియజేయడానికేనన్నారు. రైతులకు డ్రోన్ ద్వారా వ్యవసాయ విధానాలపై ఏడీ దీక్షాకుమారి ఆధ్వర్యంలో ఏఓ రాధ అవగాహన కల్పించారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రతిజ్ఞ చేయించారు. డిప్యూటీ డీఎం హెచ్‌ఓ లక్ష్మి, ఎంపీపీ బి. దస్తగిరి, ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖర్ రెడ్డి, తహసీల్దారు ఎం.భీమేశ్వర్‌రావు, ఎంపీడీఓ దిలిప్‌కుమార్, సర్పంచులు నులక మనోహర్‌రెడ్డి, ఉప్పతి నాగరత్న, డాక్టర్ శ్రీధర్, ఉప్పతి ఈశ్వర్, రమణారెడ్డితో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలి


విద్యార్థినికి బహుమతిని అందిస్తున్న ఎమ్మెల్యే చింతల

వాల్మీకిపురం : మనం ఎంత స్థాయికి ఎదిగినా ప్రతి ఒక్కరూ దైవభక్తిని కలిగి, ప్రతి నిత్యం దైవారాధన చేయడం మన సంస్కృతి అని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. సత్యసాయి బాబా జన్మదినాన్ని పురస్కరించుకుని స్థానిక భగవాన్ సత్యసాయి సేవా మందిరంలో విద్యార్థులకు జిల్లాస్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన గుర్రంకొండ మండలం మర్రిపాడు జడ్పీ హైస్కూల్‌కు చెందిన లహరికి ప్రథమ బహుమతిని ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితీ సభ్యులు పాల్గొన్నారు.

నలుగురు జూదరుల అరెస్ట్

నిమ్మనపల్లె : జూదం ఆడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. మండలంలోని రెడ్డివారిపల్లె పంచాయతీ యర్రాతివారిపల్లె సమీపంలో జూదం నిర్వహిస్తున్నట్లు సమాచారం అందడంతో దాడిచేసి సోమానుపల్లెకు చెందిన ప్రసాద్, భరత్‌కుమార్, లోకేష్, శంకరలను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.3,080 స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులపై కేసు నమోదుచేసి రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు.

జూదరుల అరెస్ట్

గుర్రంకొండ : మండలంలోని నడిమికండ్రిగ పంచాయతీ గెరికుంటపల్లెలో శుక్రవారం సమాచారం మేరకు పోలీసులు దాడులు నిర్వహించి ఏడుమంది జూదరులను అరెస్ట్ చేసి వారివద్ద నుంచి రూ.8100 స్వాధీనం చేసుకుని వారిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ దిలీప్‌కుమార్ తెలిపారు.

చెడు అలవాట్లకు దూరంగా ఉండండి

తంబళ్లపల్లె : యువత, విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రమశిక్షణతో చదవాలని మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షుడు, న్యాయమూర్తి ఉమర్ ఫరూఖ్ తెలిపారు. శుక్రవారం టీఎస్ వెంకట సుబ్బారెడ్డి మెమోరియల్ ఐటీఐలో న్యాయవిజ్ఞాన సదస్సు జరిగింది. బాలల హక్కులు, చట్టాలపై న్యాయమూర్తి అవగాహన కల్పించారు. ములకలచెరువు ఎక్సైజ్ సీఐ మల్లిక మాట్లాడుతూ యువత పాన్‌పరాగ్, గుట్కా, మద్యం, గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటుపడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. సదస్సులో ఈఓ నాగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

వారంలోగా సమస్యలకు పరిష్కారం

బి.కొత్తకోటలో జగనన్నకు చెబుదాంలో జేసీ ఫర్హాన్ అహ్మద్ ఖాన్


హౌసింగ్ సమస్యపై పీడీతో చర్చిస్తున్న జేసీ ఫర్హాన్ అహ్మద్ ఖాన్

బి.కొత్తకోట : జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ప్రజలు చేసిన ఫిర్యాదులపై వారంలోగా చర్యలు తీసుకుని పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఫర్హాన్ అహ్మద్‌ఖాన్ అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. హాజరైన జేసీ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత జిల్లా అధికారులపైన ఉందన్నారు. ప్రతి ఫిర్యాదును సీరియస్‌గా భావించి పరిష్కరించాలని కోరారు. అధికారులు ప్రజల సమస్యల పరిష్కారం ద్వారా వాటి మన్ననలు పొందాలన్నారు. మండలంలోని ప్రతి పంచాయతీ నుంచి ప్రజలు హాజరై తమ సమస్యలపై వినతులు అందించారు. 103 ఫిర్యాదులు అందగా అందులో రెవెన్యూ, దేవాదాయ, ఇళ్లస్థలాలు, రేషన్‌కార్డు, ఆట స్థలం, భూ వివాదాలు, పక్కా గృహాల మంజూరు సమస్యలు ఉన్నాయి. ప్రతి ఫిర్యాదును జేసీ క్షుణ్ణంగా పరిశీలిస్తూ.. సంబంధిత అధికారి వివరణ తీసుకొని వాటిపై సమీక్షించారు. ఫిర్యాదుల పరిష్కారం ముఖ్యమని అధికారులను జేసీ కోరారు. కార్యక్రమానికి జిల్లా అధికారులు ప్రసన్నకుమార్, కృష్ణమూర్తి, శివయ్య, మద్దిలేటి, సత్యనారాయణ, సదప్ప, కమిషనర్ పీఆర్.మనోహర్, డీఎల్‌డీఓ లక్ష్మీపతి, తహసీల్దార్ రఫీక్ అహ్మద్, ఎంపీపీ లక్ష్మీనరసమ్మ, జెడ్పీటీసీ రామచంద్ర, ఎంపీడీఓ శంకరయ్య, రెవెన్యూ, సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కార్గో సేవలు మరింత విస్తృతం చేద్దాం


ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

పీలేరు రూరల్ : ఏపీఎస్ఆర్టీసీ కార్గో సేవలు మరింత విస్తృతం చేద్దామని డీఎం కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్టీసీ బస్టాండు నుంచి డోర్ డెలివరీ ప్రచార మాసోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీఎస్ ఆర్టీసీ డోర్ డెలివరీ సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్రంలో 90 ముఖ్య పట్టణాలోల డోర్ డెలివరీ సౌకర్యం ఉందని తెలిపారు. 50 కేజీల బరువు వరకు పార్శిల్‌ను ఇంటి వద్దకు డెలివరీ చేస్తామన్నారు. కార్యక్రమంలో గ్యారేజీ ఎంఎఫ్ హరినాథరెడ్డి, బస్టేషన్ మేనేజర్లు రెడ్డెప్ప, బాబు నాయక్, యూనియన్ నాయకులు రాజు, సి.వి. రమణ, నాగరాజ, రమణ, తదితరులు పాల్గొన్నారు.

పీడీపై దిశా చట్టం కింద కేసు నమోదుచేయాలి

మదనపల్లె : పట్టణంలోని జెడ్పీహైస్కూల్‌లో పదోతరగతి విద్యార్థినితో అసభ్యంగా ప్రవర్తించిన ఫిజికల్ డైరెక్టర్(పీడీ)పై వెంటనే దిశా చట్టం కింద కేసు నమోదుచేసి చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఎం కార్యాలయం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో... విద్యార్థులకు ఆటపాటలతో పాటు క్రమశిక్షణ నేర్పించాల్సిన గురువులు విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తించడం సిగ్గుచేటన్నారు. వేధింపులకు పాల్పడిన పీడీ గోపీనాథ్‌పై దిశ చట్టం కింద కేసు నమోదుచేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

సచివాలయ సేవలపై విద్యార్థులకు అవగాహన

పెద్దతిప్పసముద్రం : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గ్రామ సచివాలయాల ద్వారా ప్రజలకు అందజేస్తున్న సేవలపై శుక్రవారం స్థానిక మోడల్ స్కూల్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వృత్తి, విద్యా నైపుణ్యంలో భాగంగా ప్రిన్సిపాల్ శివకుమారి, వృత్తి విద్యా బోధకురాలు పూర్ణచంద్రలు 9, 10 తరగతుల విద్యార్థులకు ఇండస్ట్రియల్ పర్యటన నిర్వహించారు. సచివాలయాల సేవలపై డిజిటల్ అసిస్టెంట్ చంద్రకళ విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు.

ప్రతి ఒక్కరూ ఓటుహక్కు వినియోగించుకోవాలి

పీలేరు : ప్రతి ఒక్కరూ తమ ఓటుహక్కు వినియోగించుకోవాలని తహసీల్దార్ ధనుంజయలు అన్నారు. శుక్రవారం స్థానిక శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో ఓటు హక్కు వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు వయస్సు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలన్నారు.